ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 Global

https://epaper.eyyaltynews.in/

సోమవారం 14 సెప్టెంబర్ 2026

## హైద్రాబాద్‌లో దంచి కొట్టిన వాన

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 14:**



ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో ఇయ్యాల భారీ వర్షాలు పడ్డాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ తో పాటు జనగామ, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు భారీ వర్ష సూచన చేశారు. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో భారీ వానలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. మొత్తానికి.. ఆకాశం మబ్బులతో మూడ్‌లో.. తెలంగాణలో వానల హీట్ పెరిగింది

# బడా గణపయ్య.. మొత్తం భక్తి
# వైభవయ్యా..!

- 69 అడుగుల పంచముఖ సంకటహర మహాగణపతికి తొలిపూజ..
- గల్లీ నుంచి ఖైరతాబాద్ దాకా గణపయ్య సందడి!
- హైదరాబాద్ అంటే హుస్సేన్‌సాగర్..నవరాత్రులంటే ఖైరతాబాద్!





**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 14: వినాయక చవితి వచ్చిందంటే భాగ్యనగరం భక్తి జోష్‌తో ఊగిపోతది. గల్లీగల్లీలో మండపాలు.. అడుగడుగునా గణపయ్యలు.. డప్పుల దరువులు.. భక్తుల నినాదాలతో సిటీ అంతా సందడే సందడి. ఈసారి ఖైరతాబాద్‌లో 69 అడుగుల పంచముఖ సంకటహర మహాగణపతి కొలువుదీరగా.. రాష్ట్ర గవర్నర్‌తో పాటు పలువురు అధికారులు తొలిపూజలో పాల్గొన్నారు.**

**ఒక్క అడుగుతో మొదలు.. అరవై అడుగులు దాటిన ఘనత!**

ఖైరతాబాద్ బడా గణపతి కథ కూడా మస్త్ ఇంట్రెస్టింగ్ ఉంటది మరి... 1954లో స్వాతంత్ర్య సమరయోధుడు, అప్పటి కౌన్సిలర్ సింగరి శంకరయ్య ఒక్క అడుగు విగ్రహంతో స్థానిక లైబ్రరీలో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఏటా ఒక్కో అడుగు పెంచుకుంటూ 9 అడుగుల వరకు తీసుకెళ్లారు. తర్వాత ఎత్తు పెరుగుతూ 2014లో ఏకంగా 60 అడుగులకు చేరింది. 70 ఏళ్ల వేడుకల సందర్భంగా 70 అడుగుల ప్రతిమను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి 70 అనే సంఖ్యను బేస్‌గా తీసుకుని ఏటా అడుగు అటూ ఇటూ మారుస్తున్నారు. ఈసారి 69 అడుగుల గణపయ్య భక్తులకు దర్శనమిస్తున్నాడు.

**గణపయ్య రూపం కూడా పక్కా ప్లాన్.. పేరు కూడా స్పెషల్!**

ప్రతిమ తయారీకి ముందు పండితులను సంప్రదించి రూపం, నామకరణం ఫైనల్ చేస్తారు. డిజిటల్ నమూనా తయారు చేసి అనుమతి తీసుకున్న తర్వాత భారీ విగ్రహానికి రూపం ఇస్తారు. ఈసారి 'పంచముఖ సంకటహర మహాగణపతి'గా నామకరణం చేశారు. 1978 నుంచి తమిళనాడుకు చెందిన శిల్పి చిన్నస్వామి రాజేంద్రన్ ఆధ్వర్యంలో విగ్రహ నిర్మాణం కొనసాగుతోంది.

**విగ్రహ తయారీకి..కోటికి పైగా ఖర్చు!**

సాధారణంగా 11 రోజులు జరిగే ఖైరతాబాద్ ఉత్సవాలు ఈసారి 12 రోజుల పాటు కొనసాగనున్నాయి. అనంత చతుర్దశి ముహూర్తం సెప్టెంబర్ 25న రావడంతో ఈ మార్పు జరిగింది. విగ్రహ తయారీ ఖర్చు గతేడాది రూ.1.05 కోట్లు కాగా.. ఈసారి రూ.1.20 కోట్లకు చేరే ఛాన్స్ ఉందని నిర్వాహకులు తెలిపారు.

**రోజూ లక్ష మంది.. పండుగ రోజుల్లో జనమే జనాలు!**

ఖైరతాబాద్ మహాగణపతిని రోజూ దాదాపు లక్ష మంది దర్శించుకుంటారు. సెలవు రోజుల్లో ఈ సంఖ్య 3 లక్షలు దాటే అవకాశముంది. పోలీసులతో పాటు ప్రైవేట్ సెక్యూరిటీ, వాలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు సేవలు అందిస్తారు.

**ఖైరతాబాద్‌కు నాగోల్ గట్టి పోటీ!**

ఇక నాగోల్‌లో 72 అడుగుల అష్టసిద్ధి మహాగణపతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. తిరంగా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్రలు, గడ్డి, వరిపొట్టు, జనుము, బంకమట్టి, గంగమట్టితో పర్యావరణహితంగా భారీ గణపతిని తీర్చిదిద్దారు. ఖైరతాబాద్ కంటే మూడు అడుగులు ఎత్తైన ఈ మట్టి గణపయ్యను సెప్టెంబర్ 26న మండపం వద్దే నిమజ్జనం చేయనున్నారు.

ఎత్తులో ఎవరు పెద్దో.. కానీ భక్తిలో మాత్రం ఇద్దరూ సూపరే..మొత్తానికి గణపయ్య వచ్చిండు.. భాగ్యనగరం భక్తి జోష్‌లో మునిగింది!

# బాలాపూర్ గణపయ్య.. పూరీ సెట్‌తో అదిరే జోష్!

**పూరీ జగన్నాథుడి సెట్టింగ్ అదుర్స్.. భక్తజనం ఫుల్‌జోష్.. బాలాపూర్‌లో బప్పా దర్బార్ షురూ!**

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 14:** రంగారెడ్డి జిల్లా బాలాపూర్‌లో గణపయ్య ఉత్సవాలు జోరుగా షురూ అయ్యాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో బాలాపూర్ అంతా పండుగ జోష్‌తో కళకళలాడింది. గల్లీ గల్లీ గణపయ్య నామస్మరణ.. మండపాల దగ్గర భక్తుల సందడి అదిరిపోయింది.




**పూరీ సెట్.. చూపరులకు స్పెషల్ ట్రీట్..!**

ఈసారి బాలాపూర్ గణపయ్య మండపంలో ఏర్పాటు చేసిన ఒడిశా పూరీ జగన్నాథ ఆలయ నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యుత్ దీపాల వెలుగుల్లో ఆలయ సెట్టింగ్ జిగేల్‌మంటూ చూపరులను ఇట్టే అట్రాక్ట్ చేస్తోంది.

**తొలిపూజ.. భక్తి జోష్!**

ఇయ్యాల సాయంత్రం 6 గంటలకు తొలి పూజ నిర్వహించారు. ఉదయం నుంచే భక్తుల రాకతో బాలాపూర్‌లో సందడి నెలకొంది. పూరీ జగన్నాథ ఆలయ నమూనా సెట్‌కు భారీ స్పందన వస్తోంది. దీపాల వెలుగుల్లో మండపం అదిరే లుక్‌లో దర్శనమిస్తోంది. భక్తులకు ఇబ్బందులు లేకుండా వాలంటీర్ల సేవలు చేస్తున్నారు. పోలీసులు భద్రత, రద్దీ నియంత్రణకు పక్కా ఏర్పాట్లు చేశారు.

**బప్పా దర్బార్.. భక్తుల జైజై!**

భక్తుల రాక పెరుగుతున్న నేపథ్యంలో వాలంటీర్లు, పోలీసులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తి ఒకవైపు.. పూరీ సెట్ మరోవైపు.. బాలాపూర్‌లో గణపయ్య జోష్ మాత్రం మామూలుగా లేదబ్బా!

# బంగారు గణపయ్య..
# డైమండ్ దర్బార్..!

**బేగంబజార్‌లో గోల్డ్ గణపయ్య జిగేల్..**

**అమెరికా వజ్రాలతో అదిరే హంగామా!**



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 14: గణపయ్య అంటేనే భక్తి.. కానీ బేగంబజార్‌లోని ఈ గణనాథుడు మాత్రం గోల్డ్, డైమండ్ మెరుపులతో భక్తులను ఫిదా చేస్తున్నడు. ఫీల్‌ఖానా ప్రాంతంలోని ఓ మండపంలో 24 క్యారెట్ల బంగారం, 3 లక్షల 880 అమెరికా వజ్రాలతో ప్రత్యేకంగా తయారు చేసిన వినాయక విగ్రహాన్ని కొలువుదీర్చారు.**

**గోల్డ్ గణపయ్య.. జిగేల్ జిగేల్!**

24 క్యారెట్ల పసిడితో ప్రత్యేక విగ్రహం తయారు చేశారు. 3,00,880 అమెరికా వజ్రాలు పొదిగినట్లు నిర్వాహకుల వెల్లడించారు. 3 అడుగుల ఎత్తు 48 కిలోల బరువుతో ఎనిమిది మంది కళాకారులు కళాత్మకంగా తీర్చిదిద్దారు.

**అగర్వాల్ బ్రదర్స్ స్పెషల్!**

ఫీల్‌ఖానాకు చెందిన అనిల్ అగర్వాల్, ఆధార్ అగర్వాల్, నిఖితేష్ అగర్వాల్ అన్నదమ్ములు ఈ ప్రత్యేక గణపయ్యను తయారు చేయించారు. తమ దుకాణం వద్ద ఏర్పాటు చేసిన మండపంలో స్వామివారిని ప్రతిష్ఠించారు.

**11 రోజులు.. భక్తి దర్బార్!**

వినాయక చవితి నుంచి 11 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గోల్డ్ మెరుపులు.. డైమండ్ దరహాసం.. బేగంబజార్ లో బంగారు బప్పా సందడి మామూలుగా లేదన్నా!

## బస్తీ పిల్లలకు చదువు దర్బార్.. ఫ్రీ ట్యూషన్ షురూ!

**భరత్‌నగర్‌లో సంస్కృతి విద్య వికాస కేంద్రం సేవా స్టార్ట్.. పేద పిల్లలకు నాణ్యమైన విద్యే టార్గెట్**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 14:**



వినాయక చవితి పర్వదినం సందర్భంగా బాగ్ అంబర్‌పేట భరత్‌నగర్‌లో సంస్కృతి విద్య వికాస కేంద్రం ఉచిత ట్యూషన్ సెంటర్ ప్రారంభమైంది. తెలంగాణ ప్రాంత సేవా ప్రముఖ్ శివశంకర్‌జీ, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్ కుమార్, బస్తీ సంఘం చైర్మన్ నూతలకంటి శ్రీహరి కార్యక్రమానికి హాజరయ్యారు. పేద విద్యార్థులకు ప్రతిరోజూ ఫ్రీగా ట్యూషన్ అందించడమే లక్ష్యంగా సెంటర్‌ను ఏర్పాటు చేసినట్టు వారు తెలిపారు.తెలుగు, ఇంగ్లిష్, గణితంలో బోధన తో దేశభక్తి, సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ నాణ్యమైన విద్య అందిస్తారని తెలిపారు. ఎస్ వీకే మేనేజర్ సాయినాథ్‌తో పాటు వినోద్, రాజశేఖర్, భాస్కర్, సాయి పాల్గొన్నారు.

## నగర బీజేపీ ఆఫీసులో గణపయ్య దర్బార్.. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దంపతుల పూజల జోష్..

**మట్టి గణపతులనే పూజించాలంటూ పిలుపు**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 14:**



నగర బీజేపీ కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి సతీసమేతంగా హాజరై విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గణపతి ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులనే పూజించాలని సూచించారు. భాగ్యనగరంలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ఐక్యతతో నిర్వహించాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎన్. గౌతమ్‌రావు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్‌కుమార్తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబర్‌పేట శంకర్ పహిల్వాన్ పై మళ్లీ రౌడీషీట్.. పోలీసుల 'రిఓపెన్' యాక్షన్!

**2019లో క్లోజ్.. తాజాగా రెండు పీఎస్‌ల్లో కేసులతో మళ్లీ ఓపెన్**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 14:**




అంబర్‌పేట శంకర్ పహిల్వాన్ పై పోలీసులు మరోసారి రౌడీషీట్ ఓపెన్ చేసినట్టు తెలుస్తోంది. జూబ్లీహిల్స్, మేడిపల్లి పోలీస్‌స్టేషన్ల పరిధిలో బెదిరింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలతో కేసులు నమోదైన నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నట్టు తెలుస్తోంది. 2019లో శంకర్‌పై ఉన్న రౌడీషీట్‌ను పోలీసులు మూసివేశారు.తాజాగా రెండు పోలీస్‌స్టేషన్ల పరిధిలో కేసులు నమోదయ్యాయి. దీంతో పాత రౌడీషీట్‌ను మళ్లీ తెరిచినట్టు సమాచారం. జూన్‌లో గాజులరామారం ప్రాంతంలో బిల్డర్‌కు తెలియకుండా ప్లాట్లు విక్రయించారన్న ఆరోపణలపై శంకర్‌పై కేసు నమోదైన విషయం తెలిసిందే. గతంలో ఓ న్యూస్ ఛానల్ నిర్వాహకులు, ఓ వ్యక్తి మధ్యవర్తిత్వానికి సంబంధించిన వ్యవహారంలోనూ కేసు నమోదైనట్టు ఆరోపణలు ఉన్నాయి. అయితే రౌడీషీట్ రీఓపెన్‌తో అంబర్‌పేట శంకర్ వ్యవహారం మళ్లీ హాట్‌టాపిక్‌గా మారింది.




గణపయ్య ఊరేగింపుకు ఏఐ నిఘా.. డ్రోన్లతో ఆకాశం నుంచి కన్ను!

2లో



2028 రేసులో జేడీ వాన్స్‌కేనా?.. ట్రంప్ ట్విస్ట్!

2లో



దళపతి విజయ్ అవతారాల్లో వినాయకుడు... చెన్నైలో మాస్ సెలబ్రేషన్స్ రచ్చ!

3లో



గణపతి బొమ్మ బేరంలో లొల్లి... యువకుడి ప్రాణం తీసిన ఘోరం!

3లో

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/



# అమ్మాయిల అదిరే ఆట.. ఆసియా కప్ మనదే!



### లంకకు లెఫ్ట్.. 8వసారి కప్ కొట్టిన టీమిండియా! మోదీ ప్రశంసల జల్లు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 14:**

మహిళల టీ20 ఆసియా కప్–2026ను టీమిండియా 8వసారి కైవసం చేసుకుంది. దుబాయ్ ఫైనల్లో శ్రీలంకను 72 పరుగుల తేడాతో చిత్తు చేసి అజేయంగా ఛాంపియన్‌గా నిలిచింది. తొలుత భారత్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 183 పరుగులు చేసింది. షఫాలీ వర్మ 68, స్మృతి మంధాన 59 పరుగులతో అదరగొట్టారు. లక్ష్య ఛేదనలో లంక 111 పరుగులకే ఆలౌటైంది. శ్రీచరణి 4 వికెట్లు, దీప్తి శర్మ 3 వికెట్లతో బౌలింగ్‌లో దుమ్మురేపారు. చారిత్రక విజయంపై ప్రధాని మోదీ "గర్వకారణమైన క్షణం" అంటూ మహిళా జట్టుపై ప్రశంసల జల్లు కురిపించారు. అమ్మాయిల ఆటతీరు యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.



## గేట్-3 గలాటా.. కేటీఆర్ పీఏ, పీఆర్వోపై ప్రశ్నల వర్షం!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 14**

: తెలంగాణ అసెంబ్లీ గేట్–3 దగ్గర ఈనెల 7న జరిగిన గలాటాపై సైఫాబాద్ పోలీసులు దర్యాప్తు స్పీడప్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఏ మహేందర్‌రెడ్డి, పీఆర్వో మహేశ్ సోమవారం విచారణకు హాజరయ్యారు. గేట్–3 దగ్గర గొడవకు ముందస్తు ప్లాన్ ఉందా? పోలీసులను నెట్టేయాలని ఎవరు ఆదేశించారు.. అసలు గలాటా వెనక ఎవరి హుకూం ఉందంటూ పోలీసులు ప్రశ్నల వర్షం కురిపించినట్టు సమాచారం. సీన్ రీ–కన్‌స్ట్రక్షన్‌కు పోలీసులు రెడీ కాగా.. ముందస్తు నోటీసుల్లేకుండా చేయడం హైకోర్టు ఆదేశాలకు విరుద్ధమంటూ లాయర్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీంతో అక్కడ కాసేపు పోలీసు–లాయర్ల మధ్య వాగ్వాదం జరిగినట్టు సమాచారం.

## దళిత కార్డు.. ఓట్ల కోసమేనా..? కేసీఆర్‌పై పీసీసీ చీఫ్ ఫైర్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 14**



: దళితుడిని సీఎం చేస్తానని చెప్పి కేసీఆర్ మాట తప్పారని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. ఓట్ల కోసమే దళిత కార్డు వాడుకున్నారని, మూడెకరాల భూమి, దళితబంధును పట్టించుకోలేదని దుయ్యబట్టారు. దళితులు నడిచిన నేలను శుద్ధి చేసిన బీఆర్ఎస్ నేతల బుర్రలే శుద్ధి కావాలంటూ ఘాటు కామెంట్లు చేశారు. అంబేద్కర్ విగ్రహాలు పెట్టడం కాదు.. ఆయన చూపిన బాటలో నడవాలన్నారు. దళితుల గురించి మాట్లాడే హక్కు కేసీఆర్‌కు లేదన్నారు. మాక్ అసెంబ్లీలో బీసీ నేతకు సీఎం పదవి ఇచ్చిన బీఆర్ఎస్.. నిజంగా చిత్తశుద్ధి ఉంటే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ప్రతిపక్ష నేతగా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్తులు ఎవరైనా కబ్జా చేస్తే బయటపెట్టాలని అన్నారు.

## గణపయ్య పండుగకు గవర్నమెంట్ గట్టి సపోర్ట్ ఇవ్వాలె..రాంచందర్ రావు డిమాండ్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 14:**

గణేశ్ నవరాత్రులు ప్రశాంతంగా, ధూమ్‌ధామ్‌గా జరగాలంటే మండపాల నిర్వాహకులకు ప్రభుత్వం ఫుల్ సపోర్ట్ ఇవ్వాలన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు. నాంపల్లి బీజేపీ ఆఫీసులో ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ ప్రజా హామీలు నెరవేర్చేలా గణపయ్య సీఎం రేవంత్‌రెడ్డికి సద్బుద్ధి ఇవ్వాలని కోరుకున్నట్టు చమత్కరించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వానలు దంచికొట్టాలని, రైతాంగం పాడిపంటలతో కళకళలాడాలని ఆకాంక్షించారు. గణేశ్ ఉత్సవాల్లో ప్రజల భక్తి ఏటేటా పెరుగుతోందన్నారు. భక్తులకు, మండపాల దగ్గర ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు భద్రత, ట్రాఫిక్ ఏర్పాట్లు పక్కాగా చేయాలని ప్రభుత్వానికి సూచించారు.



## గణపయ్య ఊరేగింపుకు ఏఐ నిఘా.. డ్రోన్లతో ఆకాశం నుంచి కన్ను!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 14:**

గణేశ్ ఉత్సవాలు, శోభాయాత్రల భద్రతకు పోలీస్ బందోబస్తు మరింత టెక్నాలజీ మయం కానుంది. ఏఐ పవర్‌తో డ్రోన్లు ఆకాశం నుంచి నిఘా పెట్టనున్నాయి. భారీ జనసందోహంలో అనుమానాస్పద కదలికలు, తోపులాటలు, గందరగోళాన్ని డ్రోన్లే గుర్తించి కమాండ్ కంట్రోల్‌కు సమాచారం పంపుతాయి. అక్కడి నుంచి సమీప పోలీసులకు అలర్ట్ వెళ్లనుంది. గతేడాది మేడారం జాతరలో సక్సెస్ అయిన టెక్నాలజీని ఇప్పుడు హైదరాబాద్‌లో ప్రయోగిస్తున్నారు. థర్మల్ ఇమేజింగ్, నైట్ విజన్, ఫేషియల్ రికగ్నిషన్ వంటి ఫీచర్లతో పగలు--రాత్రి తేడా లేకుండా నిఘా ఉంటుంది. సీసీ కెమెరాలతో అనుసంధానించి గణపయ్య జాతరకు టెక్నాలజీ కవచం సిద్ధం చేస్తున్నారు.



## చైనా బలగాలు తగ్గాయ్.. ఎలాంటి సిచ్యువేషన్‌కైనా ఇండియా రెడీ!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 14:**

వాస్తవాధీన రేఖ ఎల్ ఐ సీ వెంబడి చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ మోహరింపు భారీగా తగ్గిందని కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ వార్షిక నివేదికలో వెల్లడించింది. ప్రస్తుతం సరిహద్దు వెంట సుమారు 10 కంబైన్డ్ ఆర్మ్డ్ బ్రిగేడ్లు, సంప్రదాయ శిక్షణా ప్రాంతాల్లో మరో 10 బ్రిగేడ్లను చైనా మోహరించినట్లు తెలిపింది. అయితే ఎల్ఏసీ వెంట అన్ని రంగాల్లోనూ భారత సైన్యం ఫుల్ స్ట్రెంగ్త్‌తో, పకడ్బందీగా మోహరించి ఉందని స్పష్టం చేసింది. ఎలాంటి ఎమర్జెన్సీ వచ్చినా ఎదుర్కొనేందుకు ఇండియన్ ఆర్మీ పూర్తిగా సిద్ధంగా ఉందని రక్షణ శాఖ పేర్కొంది. అంటే.. డ్రాగన్ దళాలు డౌన్.. భారత్ మాత్రం అలర్ట్‌గా రెడీ..



## రాయలసీమ నీళ్ల లొల్లి.. కేసీఆర్‌దే తప్పంటున్న కోమటిరెడ్డి!

### కేసీఆర్--జగన్ కుమ్మక్కుతో తెలంగాణకు నీళ్ల నష్టం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 14:**

నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన కామెంట్లు చేశారు. గత బీఆర్ఎస్ సర్కార్.. ఏపీ మాజీ సీఎం జగన్‌తో కుమ్మక్కై రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌కు సహకరించిందని ఆరోపించారు. దాంతో శ్రీశైలం నీళ్లపై తెలంగాణకు ఉన్న హక్కులు, అవకాశాలు దెబ్బతిన్నాయని మండిపడ్డారు. ఇయ్యాల రాష్ట్రంలో కరువు పరిస్థితులకు గత సర్కార్ పాలసీలే కారణమంటూ ఫైర్ అయ్యారు. రైతాంగానికి జరిగిన నష్టానికి కేసీఆర్ సమాధానం చెప్పాలని, తెలంగాణ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నీళ్ల హక్కుల్లో రాజీ లేదని క్లియర్ చేశారు. ఎస్ఎల్‌బీసీని 2028 నాటికి కంప్లీట్ చేసి నల్గొండ సాగు, తాగునీటి కష్టాలకు శాశ్వత చెక్ పెడతామన్నారు.

## 2028 రేసులో జేడీ వాన్స్‌కేనా?.. ట్రంప్ ట్విస్ట్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 14:**



2028 అమెరికా అధ్యక్ష ఎన్నికల రేసుపై ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ప్రస్తుత ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌ను అభ్యర్థిగా బలపరుస్తారా.. అన్న ప్రశ్నకు.. "ఇప్పుడే చెప్పడం చాలా తొందర" అంటూ క్లారిటీ ఇచ్చారు. వాన్స్ అద్భుతంగా పనిచేస్తున్నారని ప్రశంసించిన ట్రంప్.. రిపబ్లికన్ పార్టీలో చాలామంది బలమైన నేతలు ఉన్నారని చెప్పారు. "మా దగ్గర డీప్ బెంచ్ ఉంది.. అందరూ మంచివాళ్లే" అంటూ తనదైన స్టైల్లో కామెంట్ చేశారు. దీంతో 2028 రేసులో వాన్స్ ముందంజలో ఉన్నప్పటికీ.. ట్రంప్ మాత్రం ఇప్పుడే ఎవరిపైనా తన ముద్ర వేయడానికి రెడీగా లేరనే సంకేతాలు ఇచ్చారు.



# మూడు రోజులు.. మూడు చోట్ల పైశాచికం!

### మైనర్‌పై ఘోరం.. విక్కీ గ్యాంగ్‌లో పలువురి అరెస్ట్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 14:**

హైదరాబాద్ అల్వాల్ పరిధిలో మైనర్ బాలికపై దారుణ లైంగిక దాడి ఘటన కలకలం రేపుతోంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఈనెల 8న విక్కీ అనే యువకుడు బాలికను మత్తు పదార్థాలు ఇచ్చి తీసుకెళ్లి గుండ్లపోచంపల్లిలోని ఓ హోటల్‌లో నలుగురితో కలిసి లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. మరుసటి రోజు షామీర్‌పేటలోని నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్‌కు, 10న మేడ్చల్‌లో ఆగి ఉన్న రైలులోకి తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. మూడు రోజుల వ్యవధిలో మొత్తం తొమ్మిది మంది దాడికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలిందని సమాచారం. కేసులో పలువురిని అరెస్ట్ చేయగా.. మరో నలుగురు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బాలికను హోటల్‌లోకి అనుమతించిన మేనేజర్, యజమానులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.



# పిల్లలకు సోషల్ మీడియా కట్.. యూరప్‌కూ మేక్రాన్ వార్నింగ్!

### 15 ఏళ్లలోపు కిడ్స్‌కు బ్యాన్.. ఫ్రాన్స్ ప్రెసిడెంట్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 14:**

పిల్లలపై సోషల్ మీడియా ఎఫెక్ట్‌పై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మేక్రాన్ సీరియస్ కామెంట్స్ చేశారు. ఆన్‌లైన్ దుష్ప్రభావాల నుంచి పిల్లలను కాపాడేందుకు తాను కట్టుబడి ఉన్నానన్నారు. 15 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్‌ను యూరోపియన్ యూనియన్ అంతటా అమలు చేయాలని ఈయూను కోరారు. ఇప్పటికే ఫ్రాన్స్ పార్లమెంట్ ఈ ఏడాది జూలైలో 15 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడకుండా నిషేధించే బిల్లుకు ఆమోదం తెలిపింది. దీంతో ఈ నిర్ణయం తీసుకున్న తొలి ఈయూ దేశంగా ఫ్రాన్స్ నిలిచింది. ఇప్పుడు అదే రూల్‌ను యూరప్ మొత్తం ఫాలో కావాలని మేక్రాన్ పిలుపునిచ్చారు. "పిల్లల భవిష్యత్ ముఖ్యం.. సోషల్ మీడియా తర్వాత" అంటూ గట్టి సంకేతం ఇచ్చారు.



## రాజస్థాన్ అర్బన్ పాలిటిక్స్‌లో కమలం హవా!

### 10 కార్పొరేషన్లలో బీజేపీ జోరు.. మోదీ క్రేజ్‌తో లాభమంటున్న సీఎం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 14:**

రాజస్థాన్ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లో బీజేపీ దూసుకుపోతోంది. రాష్ట్రంలోని 10 మున్సిపల్ కార్పొరేషన్లలో కమలం పార్టీ ఆధిక్యంలో కొనసాగుతున్నట్లు ట్రెండ్స్ చెబుతున్నాయి. పలు మున్సిపల్ కౌన్సిళ్లు, మున్సిపాలిటీల్లోనూ బీజేపీ గట్టి పట్టు చూపుతోంది. సీఎం భజన్‌లాల్ శర్మకు ఈ ఫలితాలు కీలకంగా మారాయి. ఎన్నికల ప్రచారంలో ఆయన 10 నగరాల్లో రోడ్‌షోలు నిర్వహించి పార్టీకి ఊపు తెచ్చారు. బీజేపీ ఆధిక్యంపై స్పందించిన సీఎం.. ప్రధాని మోదీ పాపులారిటీ, ప్రజల్లో ఆయనపై ఉన్న విశ్వాసమే పార్టీకి ప్లస్ అయ్యిందని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో బీజేపీకి ఉన్న ప్రజాదరణ, పార్టీ ఆర్గనైజేషన్ బలాన్ని ఈ ఫలితాలు చాటుతున్నాయని పేర్కొన్నారు.

## డ్రాగన్--ట్రంప్ భేటీ.. డీల్ ఏంది? లొల్లి ఏంది?

### సెప్టెంబర్ 24న వైట్‌హౌస్‌లో జిన్‌పింగ్--ట్రంప్ కీలక మీటింగ్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 14:**



చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వచ్చే వారం అమెరికా బాట పట్టనున్నారు. సెప్టెంబర్ 24న వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కీలక భేటీ కానున్నారు. వాణిజ్య సుంకాలు, చైనా కార్ల దిగుమతులు, బోయింగ్ విమానాలు, తైవాన్, ఏఐ, ఉక్రెయిన్ యుద్ధం, గాజా, ఇరాన్ అంశాలపై ఇద్దరు నేతలు చర్చించే అవకాశముంది. అమెరికా--చైనా మధ్య టారిఫ్‌లు, టెక్నాలజీ ఆంక్షల నేపథ్యంలో ఈ భేటీపై ఇంటర్నేషనల్ ఫోకస్ నెలకొంది. చైనా కార్లపై భారీ సుంకాలను ట్రంప్ సమర్థిస్తూ.. అమెరికాలోనే చైనా కంపెనీలు కార్లు తయారు చేసి ఉద్యోగాలు కల్పిస్తే ఓకే అన్న సంకేతాలిచ్చారు. డ్రాగన్ దిగుతాడా.. ట్రంప్ తగ్గుతాడా అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాలి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# నామినేషన్ల ఫైర్... హౌస్‌లో దిల్ ధడక్ రగడ షురూ!



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 14:**

ఫస్ట్ వీక్‌లోనే ఇద్దరు కంటెస్టెంట్స్ ఖలాస్ అయిపోయారు, వీకెండ్ కూడా ఖతం.. ఇగా ఈరోజు నుంచి అసలైన నామినేషన్ల రచ్చ స్టార్ట్ అయింది భయ్యా. బిగ్ బాస్ గాడు రిలీజ్ చేసిన ప్రోమో చూస్తే... అగ్నిపరీక్ష, సెలబ్రిటీల బ్యాచ్ మధ్య మళ్ళీ పెద్ద లఫడా మొదలైనట్టే కనిపిస్తోంది. బిగ్ బాస్ ఇచ్చినా రోప్స్ టాస్క్ పూర్తి చేస్తూ నామినేషన్స్ వేయాలి. ఎప్పటిలాగే రోహిత్, త్రిగున్ గట్టిగా లొల్లి చేసుకుంటే, కొత్తగా షాలిని, నరేష్ సీన్‌లోకి వచ్చారు. ఇక నరేష్‌కి సపోర్ట్‌గా వర్షిణి ఎంట్రీ ఇవ్వడంతో... వర్షిణి, షాలిని కొట్టుకునేదాకా పోయారు బాస్.. ఇటు సుధీర్-షాలిని, అటు సృష్టి-త్రిగున్, ఇంకోవైపు ఝాన్సీ-రోహిత్ మధ్య ఫుల్ పంచాయితీ నడిచింది. మొత్తం మీద ఇవాల్టి ఎపిసోడ్ మాత్రం పైసా వసూల్ ఫుల్ ఫైర్‌లా ఉంది..





## కిర్రాక్ లుక్కుతో ..రాతి గుండెలు కూడా కరిగిపోవాలే!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 14:**

బయట రాక్స్ బ్యాక్‌డ్రాప్‌లో, మస్తు మెరిసే మల్టీ కలర్ లెహంగాతో మన పిల్ల ఎంట్రీ ఇచ్చింది భయ్యా.. లావెండర్, రోజ్, లెమన్ గ్రీన్ ప్యానెల్స్ డిజైన్‌తో కూర్చుంటే... ఆ రూపు చూసి రోడ్లమీద జనాలు దిల్‌ఖుష్ అయిపోవాల్సిందే. ఆ కలర్స్ వెలుగుకి పక్కనున్న బండరాళ్ళు కూడా ఫిదా అయిపోయి దిల్ ఇచ్చేసేలా ఉన్నాయంటే నమ్మండి. లెహంగాలో ఉన్న డిజైన్ ఎంత గ్రాండ్‌గా ఉందో, పిల్ల ఫేస్‌లో గ్లో కూడా అంతే కిర్రాక్‌గా మెరుస్తోంది. కళ్ళతోనే కత్తెర వేస్తూ, చూపులతోనే సైట్ కొడుతూ రాక్స్ నడుమ ఇచ్చిన ఈ పోజు చూస్తే... అరె భాయి, ఊరమాస్ కిర్రాక్ ఫోటోషూట్ అంటే ఇదిరా అని అనాల్సిందే!

## ఎండకాంతిలో పసుపు చమ్కీ... లైఫ్ అంతా రంగుల రంజీ!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 14:**

పాతకాలపు రాతి గోడకు ఆనుకుని, సూర్యుడి ఎండకంటే గట్టిగా మెరిసిపోతోంది మన రాకుల్ ప్రీత్ సింగ్ ...ఎల్లో-వైట్ ప్రింటెడ్ హాల్టర్ క్రాప్ టాప్, మ్యాచింగ్ షార్ట్స్‌లో పిల్ల నిలబడితే... ఆ స్టైల్ చూసి హైదరాబాద్ జనాలు ఫిదా అయిపోవాల్సిందే. ఓ ప్రొడక్షన్ నుంచి వచ్చిన ఈ గ్లామరస్ ఫోటోషూట్‌లో రాకుల్ రూపం జర గట్టిగానే దిల్ ఖుష్ చేస్తోంది. పసుపు రంగు డ్రెస్సులో ఆ మెరుపు చూస్తుంటే... కిర్రాక్ కేక, ఊరమాస్ గ్రేస్ అనాలో లేదా లైట్ లాగా వెలిగే బ్యూటీ అనాలో అర్థం కావడం లేదు..





## పర్పుల్ సిల్క్ చీరలో హెబా పటేల్... చూస్తే దిల్ గార్డెన్ !

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 14:**

పక్కా సాంప్రదాయ లుక్కులో ఊదా-ఆకుపచ్చ కలర్ పట్టు చీర కట్టుకుని మన హెబా పటేల్ ఎంట్రీ ఇస్తే... ఆ రాయల్ గ్లామర్ చూసి హైదరాబాద్ జనాలు షాక్ అవ్వాల్సిందే ..ఆ చీరకున్న గోల్డెన్ బాక్స్ అంచులు ఒకెత్తయితే, దానికి తోడు మెడలో వేసుకున్న హెవీ గోల్డ్ హారం, చెవులకు వేలాడే దిల్‌ఖుష్ ఝుంకాలు, చేతులకు నిండుగా పేర్చిన గాజులు అసలు కిర్రాక్ సెట్ అయ్యాయి. ఊదా రంగు మెరుపుల నడుమ పక్కా పద్ధతిగల తెలుగింటి ఆడపడుచులా మెరిసిపోతూ, తన లుక్స్‌తోనే కుర్రకారు గుండెల్లో దడ పుట్టించేస్తోంది. సాంప్రదాయమైన రూపులో కూడా ఇంత ఊరమాస్ గ్రేస్ చూపించడం ఒక్క హెబాకే చెల్లింది..

## నయనతార ‘ది రైస్ ఆఫ్ మహాశక్తి’ దావత్... దీపావళికి మూకుత్తి అమ్మన్-2 రచ్చ!



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 14:**

లేడీ సూపర్ స్టార్ నయనతార మెయిన్ రోల్‌లో వస్తున్న మాస్ ఫాంటసీ ధమాకా ‘మూకుత్తి అమ్మన్-2’ నుంచి గణేష్ చతుర్థి స్పెషల్ అప్‌డేట్ వచ్చేసింది..సుందర్ సి డైరెక్షన్, ఇషారి గణేష్ ప్రొడక్షన్‌లో వస్తున్న ఈ పిక్చర్ టీజర్‌ను ‘ది రైస్ ఆఫ్ మహాశక్తి’ పేరిట రిలీజ్ చేయడమే కాకుండా, సినిమాను దీపావళి పండుగకి థియేటర్లలో దింపుతున్నట్టు అనౌన్స్ చేశారు. రాజ్యంపై భయంకరమైన దండయాత్ర నుంచి ప్రజలను కాపాడే పవర్‌ఫుల్ దేవత రూపంలో నయన్ ఎంట్రీ ఇస్తే... ఆ రాయల్ లుక్ చూసి జనాలు ఫిదా అయిపోవాల్సిందే.. దునియా విజయ్, రెజీనా, యోగి బాబు, సునీల్ లాంటి పెద్ద కాస్టింగ్ ఉన్న ఈ ప్రాజెక్ట్‌కి హిప్-హాప్ తమిళ మ్యూజిక్ ఇస్తున్నాడు. టీజర్ చూస్తుంటే ఈ దీపావళికి థియేటర్లలో పైసా వసూల్ కిర్రాక్ రచ్చ ఖాయంలా కనిపిస్తోంది..



## వినాయక చవితి దావత్... రణబీర్, సాయి పల్లవి రామాయణం ఫస్ట్ లుక్ పడ్డది!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 14:**

బాలీవుడ్ డైరెక్టర్ నితీష్ తివారీ, ప్రొడ్యూసర్ నమిత్ మల్హోత్రా కలిసి మస్తు భారీగా తీస్తున్న విజువల్ వండర్ ‘రామాయణ’ నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది ..వినాయక చవితి పండుగ సందర్భంగా రాముడిగా రణబీర్ కపూర్, సీతమ్మగా సాయి పల్లవి ఉన్న ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. సీతారాములు ఏకాంతంగా ఉన్న దివ్యమైన లుక్ చూసి సోషల్ మీడియాలో జనాలు ఫిదా అయిపోయి, పోస్టర్‌ను ఫుల్ ట్రెండింగ్ చేస్తున్నారు.. ఈ సినిమాలో రావణాసురుడిగా రాకింగ్ స్టార్ యష్, మండోదరిగా కాజల్, శూర్పణకగా రాకుల్ ప్రీత్ సింగ్ నటిస్తున్నారు. హాలీవుడ్ మ్యూజిక్ మాంత్రికుడు హాన్స్ జిమ్మర్ ఆర్ఆర్ ఇస్తుండటం కిర్రాక్ మేటర్. ఈ రెండు భాగాల రామాయణంలో ఫస్ట్ పార్ట్‌ను ఈ దీపావళికి నవంబర్ 6న థియేటర్లలోకి తెస్తున్నారు, సెకండ్ పార్ట్ వచ్చే ఏడు దీపావళికి రాబోతోంది. సినిమా పైసా వసూల్ ధమాకాలా ఉండటం ఖాయం!

## రేవంత్ రెడ్డి ‘బాహుబలి’ గణపతి దావత్...

### సోషల్ మీడియాలో కిర్రాక్ ట్రెండింగ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 14**



: రాష్ట్రమంతా వినాయక చవితి పండుగ జోష్ ఆధ్యాత్మిక శోభతో మస్తు వైభవంగా షురూ అయింది ..ప్రతి గల్లీ, ప్రతి బస్తీ లంబోధరుడి నామస్మరణతో మారుమోగుతుంటే... రంగురంగుల లైటింగ్‌తో హైదరాబాద్ సిటీ కొత్త కళతో మెరిసిపోతోంది. కానీ ఈసారి వేడుకల్లో ఒక వినూత్న వినాయక మండపం మాత్రం అందరి దిల్‌ను విపరీతంగా ఆకట్టుకుంటూ నెట్టింట్లో ఫుల్ వైరల్ అవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రజాపాలన పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ నేత మెట్టు సాయి కుమార్ ఆధ్వర్యంలో ‘బాహుబలి’ థీమ్‌తో కిర్రాక్ విగ్రహాన్ని కొలువుదీర్చారు. ప్రభాస్ శివలింగాన్ని ఎత్తుకున్నట్లు... సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి గణపతి విగ్రహాన్ని తన భుజాలపై ఎత్తుకున్నట్టు డిజైన్ చేసిన ఈ ‘బాహుబలి గణపతి’ లుక్ చూసి జనాలు ఫిదా అయిపోవాల్సిందే! పొలిటికల్, డివోషనల్ మిక్స్ చేసి తయారు చేసిన ఈ విగ్రహం సోషల్ మీడియాలో ధమాకా సృష్టిస్తోంది..

## దళపతి విజయ్ అవతారాల్లో వినాయకుడు... చెన్నైలో మాస్ సెలబ్రేషన్స్ రచ్చ!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 14:**



దేశవ్యాప్తంగా వినాయక చవితి సంబురాలు మస్తు జోష్‌తో సాగుతుంటే... చెన్నైలోని కొడుంగైయూర్ ఆర్కే నగర్‌లో కొలువుదీరిన వినాయక విగ్రహాలు మాత్రం కిర్రాక్ ట్రెండింగ్ అవుతున్నాయి.. తమిళ వెట్రి కజగం చీఫ్ దళపతి విజయ్ సినీ, పొలిటికల్ లైఫ్‌ని చూపిస్తూ మూడు క్రేజీ రూపాల్లో లంబోధరుడిని తయారు చేసి జనాలు ఫిదా అయ్యేలా చేశారు. ఒకటేమో ‘గిల్లీ’ సినిమా కబడ్డీ ప్లేయర్ లుక్, ఇంకోటేమో టీవీకే పార్టీ కండువాతో ఎలక్షన్ ప్రచారం చేస్తున్న సీన్... మూడోది నల్ల కోటు, లూయి విట్టన్ బెల్ట్‌తో ‘భవిష్యత్ సీఎం’ రేంజ్ రాయల్ లుక్! ఈ వినూత్న థీమ్ చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున వస్తుంటే, ఇటు సోషల్ మీడియాలో కూడా ఈ ఫోటోలు, వీడియోలు ఫుల్ ట్రెండ్ అవుతూ ధమాకా సృష్టిస్తున్నాయి..

## గణపతి బొమ్మ బేరంలో లొల్లి... యువకుడి ప్రాణం తీసిన ఘోరం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 14:**



పండుగ పూట మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో తీవ్ర విషాదం జరిగింది..వినాయకుడి బొమ్మ కొనే విషయంలో చిన్నగా షురూ అయిన మాటామాటా పెరిగి, ఓ యువకుడి ప్రాణాన్నే తీసింది. పోచారం ఐటీ కారిడార్ ప పరిధిలోని జోడిమెట్ల చౌరస్తాలో చౌదరిగూడకు చెందిన కిరణ్ అనే యువకుడు ఫ్రెండ్స్‌తో కలిసి గణపతి బొమ్మ కొందామని పోతే... ధర విషయంలో వ్యాపారులతో లొల్లి అయింది. మాటామాటా పెరిగిపోవడంతో విగ్రహాల వ్యాపారులు ఒక్కసారిగా కర్రలతో కిరణ్, అతని ఫ్రెండ్స్‌పై అమానుషంగా దాడి చేశారు. తీవ్రంగా గాయపడ్డ కిరణ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశాడు. దీంతో ఆగ్రహించిన బంధువులు, గ్రామస్తులు హైదరాబాద్-వరంగల్ నేషనల్ హైవేపై బైఠాయించి ఫుల్ ధర్నా చేశారు. పోలీసులు ఎంట్రీ ఇచ్చి నిందితులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో గొడవ శాంతించింది. పండుగ రోజు కొడుకు శవమై రావడంతో కుటుంబసభ్యుల ఏడుపులు చూసి ఊరంతా కంటతడి పెడుతోంది.

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396